
## క్రీడలు మానసికోల్లాసానికి తోడ్పాటు : మర్రి నిరంజన్ రెడ్డి




**ఆదిభట్ల జనవరి 12 ప్రభాతవార్త :** సంక్రాంతి పండుగ సందర్భంగా ఆదిభట్ల కౌన్సిలర్ కోరేకలమ్మ జంగయ్య గారు నిర్వహించిన ఆదిభట్ల సీజన్ 2 వాలీబాల్ టోర్నమెంట్ ను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించిన ఆదిభట్ల మున్సిపాలిటీ చైర్మన్ మర్రి నిరంజన్ రెడ్డి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసానికి శారీరధారుధ్యానికి దోహద దపడతా యన్నారు, సీనియర్ నాయకులు ఈసీ శేఖర్ గౌడ్ మామ,పల్లె గోపాల్ గౌడ్, పాండురంగారెడ్డి, శ్రీనివాస చారి,రాజు,శితిదిళీ డైరెక్టర్లు జమ్మ శ్రీశైలం,పల్లె శ్రీకాంత్ గౌడ్,నాయకులు, మరియు క్రీడాకారులు గ్రామస్తులు పాల్గొన్నారు.



# రంగారెడ్డి I వికారాబాద్ I మేడ్చల్

# వార్త

## ఐద్వా ఆధ్వర్యంలో ముగ్గులపోటీలు



**షాద్‌నగర్, ప్రభాతవార్త, (జనవరి 12) :** సంక్రాంతి సందర్భంగా షాద్‌నగర్ పట్టణంలో ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీలు విజయవంతమైనట్లు ఐద్వా జిల్లా ఉపాధ్యక్షురాలు లక్ష్మి ఆదివారం తెలిపారు. సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళా సంఘం నిరంతరం మహిళల సమస్యల పట్ల పోరాటం చేస్తుందని, మహిళలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలని, దేశంలో ఎక్కడ మహిళలపై దాడులు జరిగినా ఐద్వా ముందుండి పోరాటం చేస్తుందన్నారు. అనంతరం గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు ఈశ్వర్ నాయక్ మాట్లాడుతూ మహిళలపై వివక్ష చూపకుండా దేశంలో మహిళలు, పురుషులందరు సమానమని అన్నారు. ఈ సందర్భంగా ముగ్గుల పోటీల్లో పాల్గొన్న మహిళలందరికీ బహుమతులు అందజేసినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘం సభ్యులు సరిత, హారతి, శ్రీనిధి, వైష్ణవి, యామిని, వెంకటమ్మ, లావణ్య, నాగవి, స్వప్నమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## పాలిటెక్నిక్ కళాశాల ప్రకటనలకే పరిమితం?

### గత ప్రభుత్వంలో మంజూరు ప్రకటన.. నేటి ప్రభుత్వంలో ఊసే లేదు
### రెండేళ్ళు గడుస్తున్నా స్పష్టత కరువు

**ఆమనగల్లు, జనవరి 12,ప్రభాతవార్త :** ఆమనగల్లుకు ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల మంజూరు ప్రకటనలకే పరిమితమయింది. గత ప్రభుత్వ హయాంలో ఆమనగల్లుకు ప్రభుత్వం పాలిటెక్నిక్ కళాశాల మంజూరు చేసిందని గుర్కా జైపాల్‌యాదవ్ ఎమ్మెల్యే హోదాలో విలేకరుల సమావేశంలో బహిరంగంగా ప్రజలకు తెలిపారు. దీంతో ఈప్రాంత విద్యార్థులు, విద్యాభిమానులు సంతోషం వెళ్ళిబుచ్చారు. పాలిటెక్నిక్ కళాశాల భవనం నిర్మాణం కోసం నాటి ఎమ్మెల్యే గుర్కా జైపాల్‌యాదవ్ స్థానిక రెవెన్యూ అధికారులతో స్థల సేకరణ గురించి చర్చించి సర్వేనెం1429లో కొన్ని ఎకరాలను కూడా తీసుకుని సొంత భవనం నిర్మిస్తామని ప్రకటించారు. ప్రకటించి సంవత్సరాలు గడిచిపోతున్న నేటికి పాలిటెక్నిక్ కళాశాలపై ఏర్పాటుపై ఎటు వంటి చర్యలు లేకపోవడంతో విద్యార్థులు తీవ్ర నిరాశ చెందుతున్నారు. ఆమనగల్లుకు ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల మంజూరయిందని ప్రకటించి దాదాపు రెండేళ్ళు గడుస్తున్నా నేటికి దానిపై ఎటువంటి స్పష్టత కనిపించకపోవడంతో విద్యార్థులు అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు. కాగా గత రెండు రోజుల క్రితం రాష్ట్రంలో రెండు ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలు పటాన్‌చెరువు, కేసముద్రం ప్రాంతాలకు ప్రభుత్వం మంజూరు చేసింది. ఈక్రమంలో ఆమనగల్లుకు మంజూరైన కళాశాల ఉన్నట్లా లేక రద్దయిందా అనే అనుమానాలు రేకెత్తిస్తున్నాయి. ఆమనగల్లుకు మంజూరైన ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ఏర్పాటుపై పాలకులు పట్టించుకుని ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## మొగిలిగిద్దకు సిఎం రేవంత్‌రెడ్డి రాక..!



ముఖ్యమంత్రిని కలిసిన ప్రొఫెసర్ హరగోపాల్, తదితరులు

**షాద్‌నగర్, ప్రభాతవార్త, (జనవరి 12) :** రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ నియోజకవర్గం ఫరూఖ్‌నగర్ మండలంలోని మొగిలిగిద్ద గ్రామ ప్రభుత్వ పాఠశాలను తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సందర్శించనున్నారని ప్రొఫెసర్ హరగోపాల్ తెలిపారు. మొగిలిగిద్ద గ్రామానికి చెందిన ప్రొఫెసర్ హరగోపాల్, డాక్టర్ రవీందర్ రెడ్డి, దయాసాగర్ తదితర గ్రామస్థులు సీఎంను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. మొగిలిగిద్ద ప్రభుత్వ పాఠశాల ప్రారంభించి 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఉత్సవాలను ప్రారంభించడానికి ముఖ్యమంత్రిని వారు ఆహ్వానించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి స్పందిస్తూ తన పర్యటనకు కావాల్సిన ఏర్పాట్లు చేసుకోవాలని సూచించినట్లు తెలిపారు. అదేవిధంగా స్కిల్ సెంటర్ లాంటి మంజూరు విషయమై రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డితో మాట్లాడినట్లు వారు తెలిపారు. ముఖ్యమంత్రి నిర్ణయంతో మొగిలిగిద్ద గ్రామస్థులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మల్లికార్జున్, భవానీ శంకర్, రాకల మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

## యువత అన్ని రంగాల్లో ముందుండాలి

### ఎల్‌హెచ్‌పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు రాంబల్ నాయక్



బ్యాటింగ్ చేసి టోర్నీని ప్రారంభిస్తున్న రాంబల్ నాయక్

**షాద్‌నగర్, ప్రభాతవార్త, జనవరి 12 :** స్వామి వివేకానందను ఆదర్శంగా తీసుకొని యువత అన్ని రంగాల్లో ముందుకు సాగాలని ఎల్‌హెచ్‌పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు ముడావత్ రాంబల్ నాయక్ సూచించారు. నవాబ్‌పేట మండలం బట్టోనిపల్లి గ్రామంలో సేవాలాల్ యువసేన ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బీపీఎల్ క్రికెట్ టోర్నీని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా రాంబల్ నాయక్ మాట్లాడుతూ ఎంతో మంది యువత క్రీడల్లో నైపుణ్యం కలిగి ఉన్నారని, వారి నైపుణ్యాన్ని వెలికితీసేందుకు ప్రభుత్వాలు తోడ్పడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్‌హెచ్‌పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విస్లావత్ చందర్ నాయక్, నాయకులు లక్ష్మీ నరసింహ్మా, రాజు, వాసు యాదవ్, లింబ్యా నాయక్, భగవాన్ నాయక్, వెంకట్‌రావు, తారాసింగ్, భాషా నాయక్, లక్ష్మణ్ నాయక్, నిర్వాహకులు రవీందర్, నాను, లాల్ నాయక్, పాండు నాయక్, భాస్కర్ నాయక్, రంగ నాయక్, బాబ్యా నాయక్, మోతీలాల్, విఠల్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## నాయకత్వ లక్షణాలు ఆదర్శంగా ఉండాలి

### ఓబీసీ కమీషన్ మాజీ సభ్యుడు తల్లోజు ఆచారి



విక్రమ్‌రెడ్డిని సన్మానిస్తున్న తల్లోజు ఆచారి

**ఆమనగల్లు, జనవరి12, ప్రభాతవార్త:** భారతీయ జనతా పార్టీ సిద్ధాంతాలు, ఆశయాలకనుగుణంగా నడుచుకుని భావి తరాలకు నాయకత్వ లక్షణాలను ఆదర్శంగా నిలపాలని బీజేపీ రా ష్ట్ర నాయకుడు, ఓబీసీ కమీషన్ మాజీ సభ్యుడు తల్లోజు ఆచారి అన్నారు. పార్టీ నమ్మకాన్ని వమ్ము చేయకుండా కార్యకర్తలకు నిరంతరం అందుబాటులో ఉంటూ ప్రజాసేవ చేస్తే తప్పకుండా తగిన గుర్తింపు లభిస్తుందని ఆయన పేర్కొన్నారు. బీజేపీ పార్టీ ఆమనగల్లు మున్సిపాలిటీ అధ్యక్షుడుగా గెలుపొందిన విక్రమ్‌రెడ్డి, నాగర్‌కర్నూల్ కౌన్సిల్ మెంబర్ చెక్కాల లక్ష్మణ్‌ను ఆదివారం ఆచారి బీజేపీ పార్టీ కార్యాలయంలో శాలువాతో సత్కరించి అభినందించారు. ఈసంధర్భంగా ఆచారి మాట్లాడుతూ భారతీయ జనతాపార్టీలో ప్రతికార్యకర్తకు చేసే పనిని బట్టి తగిన గుర్తింపు లభిస్తుందన్నారు. కార్యకర్త స్థాయి నుండి జాతీయ స్థాయి వరకు ఎదగడం కేవలం భారతీయ జనతా పార్టీలోనే సాధ్యమని ఆచారి పునరుద్ఘటించారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ దుర్గప్రసాద్, నాగర్‌కర్నూల్ బీజేవైఎం కోకన్వీనర్ రవిరాథోడ్, శేఖర్, జంగం వెంకటేశ్, రాజు తదితరులు ఉన్నారు.

## గ్రామ, వార్డు సభల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు

### కలెక్టర్ అధికారులకు దిశానిర్దేశం

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త:** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, కొత్త రేషన్ కార్డుల జారీ, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలకు సంబంధించి ఈ నెల 21 నుండి 24 వరకు పంచాయతీల పరిధిలో గ్రామ సభలను, మున్సిపల్ పట్ట ణాలలో వార్డు సభలను పక్కాగా నిర్వహించాలని కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులను ఆదేశించారు. గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈ నెల 26 నుండి పై పథకాలను అమలు చేయాలని ప్రభుత్వం సంకల్పించిన నేపథ్యంలో, చేపట్టాల్సిన చర్యలపై సంబంధిత శాఖల అధికారులకు కలెక్టర్ ఆదివారం క్యాంప్ కార్యాలయం నుండి జూమ్ మీటింగ్ ద్వారా దిశానిర్దేశం చేశారు. రైతు భరోసా పథకం కింద ప్రభుత్వం పట్టా పాస్ పుస్తకాలు కలిగిన రైతులకు ఖరీఫ్, రబీ సీజన్లను కలుపుకొని ప్రతి యేటా ఎకరానికి రూ.12,000 చొప్పున నేరుగా వారి ఖాతాలలో నగదు జమ చేయనుందని తెలిపారు. భూభారతి (ధరణి )పోర్టల్‌లో నమోదైన వ్యవసాయ యోగ్యమైన భూమి విస్తీర్ణం ఆధారంగా రైతు భరోసా పథకం కింద అర్హులైన వారిని గుర్తించాలని సూచించారు. క్షేత్రస్థాయి సందర్శన జరిపి భూమి వ్యవసాయానికి యోగ్యమైనదా.. కాదా అన్నది నిర్ధారించాలని అన్నారు. మండల స్థాయిలో తహసిల్దార్, మండల వ్యవసాయ అధికారి నేతృత్వంలో కమిటీని ఏర్పాటు చేసుకోవాలని, గ్రామస్థాయిలో వ్యవసాయ విస్తీర్ణ అధికారులు, రెవెన్యూ అధికారులతో కమిటీలను నియమించుకుని విలేజ్ మ్యాప్, గూగుల్ మ్యాప్ ఆధారంగా వ్యవసాయ యోగ్యమైన భూములను నిర్ధారించాలని కలెక్టర్ సూచించారు. ఈనెల 20వ తేదీ లోపు క్షేత్రస్థాయి సందర్శన ప్రక్రియను పూర్తి చేయాలని గడువు విధించారు. 21 నుండి 24వ తేదీ వరకు నిర్వహించే గ్రామ సభలలో వివరాలను వెల్లడిస్తూ, గ్రామ సభ ఆమోదం పొందిన మీదట సంబంధిత పోర్టల్‌లో వివరాలు నమోదు చేయాలన్నారు. సాగు భూమిలేని వ్యవసాయ కూలీ కుటుంబాలకు సాలీనా 12 వేల రూపాయలు అందించేందుకు ఉద్దేశించిన ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకానికి సంబంధించి ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా జిల్లాలో అర్హత కలిగిన కుటుంబాలను గుర్తించాలన్నారు. 2023-24 సంవత్సరంలో కనీసం 20 రోజుల పాటు ఉపాధి హామీ పనులు చేసిన వ్యవసాయ కూలీ కుటుంబాలు ఆత్మీయ భరోసా పథకానికి అర్హులని కలెక్టర్ సూచించారు. లబ్ధిదారుల గుర్తింపులో ఎంపీడీవోలు, ఏపీవోలు క్రియాశీలక పాత్ర పోషించాలన్నారు. కొత్త ఆహార భద్రత (రేషన్) కార్డులు జారీ చేసే విషయంలోనూ క్షేత్రస్థాయి పరిశీలన జరపాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ నిబంధనలకు లోబడి తలసరి ఆదాయం, భూమి కలిగి ఉన్న కుటుంబాలకు కొత్త రేషన్ కార్డులను అందించడమే కాకుండా, పాత కార్డులలో మార్పులు చేర్పుల ౦ సైతం చేపట్టాల్సి ఉంటుందని తెలిపారు. ఎక్కడ డూప్లికేట్, డబుల్ రేషన్ కార్డులు జారీ కాకుండా పకడ్బందీ పరిశీలన చేయాలని సూచించారు. ఇందిరమ్మ ఇళ్ల పథకానికి సంబంధించి ప్రభుత్వ మార్గదర్శకాలకు అ ౦గుణంగా వ్యవహరించాలని అన్నారు. గ్రామ సభలలో ఇందిరమ్మ కమిటీల ప్రతినిధులు పాల్గొనేలా చూడాలన్నారు. విమర్శలకు ఆస్కారం లేకుండా అర్హులైన వారికి లబ్ధి చేకూరేలా చొరవ చూపాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ క్షేత్రస్థాయి పరిశీలన ప్రక్రియ ౦, గ్రామ సభల ౦ నిర్దేశిత గడువులోపు పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. క్షేత్రస్థాయి సందర్భంగా సేకరించిన వివరాల ౦, గ్రామ సభలో చేసిన తీర్మానాల ౦ జాగ్రత్తగా భద్రపరచాలని సూచించారు. గ్రామ సభల నిర్వహణకు కనీసం రెండు రోజుల ముందే సంబంధిత గ్రామాలు, వార్డుల ప్రజలకు ముందస్తుగా సమాచారం తెలియజేయాలని అన్నారు. ఎలాంటి ఒడిదుడుకులకు తావు లేకుండా గ్రామ సభలు సాఫీగా జరిగేలా. చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు లింగ్యా నాయక్, సుధీర్, డీఆర్డీఓ శ్రీనివాస్ , మున్సిపల్ కమిషనర్లు తదితరులు పాల్గొన్నారు.



విజేతలకు బహుమతులు అందిస్తున్న నిర్వాహకులు, అర్చకులు

## ఆకట్టుకున్న ముగ్గుల పోటీలు

**కొడంగల్, జనవరి 12ప్రభాతవార్త** రంగవల్లులు(ముగ్గులు) సాంస్కృతి, సంప్రదా యానికి చిహ్నాలు అని శ్రీవారి ఆలయ అర్చకులు ధరూరీ శ్రీనివాసాచార్యులు,పీఏసీఎస్ అద్యక్షులు కట్కం శివకుమార్‌గుప్త,ఆలయ ధర్మకర్తలు నందారం శ్రీనివాస్,నందారం ప్రశాంత్,మురారి వశిష్ట,గోపాల్‌లు అన్నారు.సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని పేదల పెన్నిదిగా పేరుగాంచి రెండవ తిరుపతిగా వెలుగొందుతున్న కొడంగల్ శ్రీమహాలక్ష్మీ వేంకటేశ్వర స్వామి దేవాలయంలో వికారాబాద్ జిల్లా ఆర్యవైశ్య సంఘం, రెడిమిక్స్ వారి సంయుక్త అద్వర్యంలో ఆదివారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. ముగ్గుల పోటీల్లో గెలుపొందిన విజేతలకు వారు బహుమతులు అందించి మాట్లాడారు.ముగ్గులు సంస్కృతి,సాంప్రదాయాలకు చిహ్నాలుగా నిలుస్తు సంక్రాంతి పండుగను నిర్వహించుకోవడం జరుగుతుందన్నారు.ముగ్గుల పోటీల్లో దాదాపు 39 మంది మహిళలు పాల్గొని రంగు,రంగుల ముగ్గులతో అలరించారు.పోటీల్లో ప్రథమ బహుమతి బోయిని సరిత,స్వప్న,ద్వితీయ బహుమతి బోయిని సౌజన్య, సరిత,తృతీయ బహుమతి సూరాయిపల్లి పార్వతి,సౌజన్యలు బహుమతులు అందించారు.కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు నందారం శ్రీనివాస్, నందారం రత్నం,నందారం మధులతో పాటు పట్టణ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## 13న ముగ్గుల పోటీలు

**శామీర్‌పేట, (మేడ్చల్ జిల్లా ప్రతినిధి), జనవరి 12, ప్రభాతవార్త**

సంక్రాంతి పండుగను పురస్కరించుకుని దేవరయాంజాల్ గ్రామంలో 13న భోగి పండుగ సందర్భంగ ముగ్గుల పోటీలు, 14న సంక్రాంతి పండుగ సందర్భంగ పతంగుల (క్త్యెట్ ఫెస్టివల్) పోటీలు నిర్వహిస్తున్నట్లు టిపిసిసి సెక్రటరీ పీసరి మహిపాల్‌రెడ్డి తెలిపారు. సోమవారం భోగి పండుగ సందర్భంగ మహిళలకు, బాలికలకు వేరువేరుగా మధ్యాహ్నం 2గంటల నుంచి సాయంత్రం 7గంటల వరకు ముగ్గుల పోటీలు, 14న సంక్రాంతి పండుగ సందర్భంగ ఉదయం 11గంటలకు పతంగుల పండుగ (క్త్యెట్ ఫెస్టివల్) పోటీలు పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ముగ్గుల పోటీలలో మహిళలు, బాలికలు, పతంగుల పోటీలలో యువకులు పాల్గొని విజయవంతం చేయాలని టిపిసిసి సెక్రటరీ పీసరి మహిపాల్‌రెడ్డి కోరారు. ఈ నెల 14న ఉదయం 11గంటలకు టిపిసిసి అధ్యక్షులు బొమ్మ మహేశ్‌కుమార్‌గౌడ్ ముఖ్య అథితిగా విచ్చేసి పతంగుల పోటీలను ప్రారంభిస్తారని ఆయన తెలిపారు. టిపిసిసి సెక్రటరీ పీసరి మహిపాల్‌రెడ్డి, పీసరి సతీష్‌రెడ్డిల ఆధ్వర్యంలో దేవరయాంజాల్‌లోని శివాజీ విగ్రహంకు ఎదురుగా ముగ్గుల పోటీలు, పతంగుల పోటీలు నిర్వహించటానికి ఏర్పాట్లు పెద్ద ఎత్తున చేస్తున్నారు. ఆదివారం ఈ సందర్భంగ టిపిసిసి సెక్రటరీ పీసరి మహిపాల్‌రెడ్డి మాట్లాడుతూ మేడ్చల్ నియోజకవర్గంలోని దేవరయాంజాల్‌లో ఈ నెల 13న సోమవారం ముగ్గుల పోటీలు మహిళలకు, బాలికలకు, 14న పతంగుల పోటీలు యువకుల కోసం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ పోటీల సందర్భంగ క్త్యెట్ ఫెస్టివల్ తరువాత సంగీత విభావరి (లైవ్ మ్యూజిక్ ప్రోగ్రామ్) సైతం నిర్వహిస్తున్నామన్నారు. టిపిసిసి అధ్యక్షులు బొమ్మ మహేశ్‌కుమార్‌గౌడ్, పలువురు రాష్ట్ర మంత్రులు కూడ 14న విచ్చేస్తున్నందున మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ నాయకులు, పార్టీ కార్యకర్తలు కూడ పాల్గొని విజయవంతం చేయాలని పీసరి మహిపాల్‌రెడ్డి కోరారు.

## వెనుకబడిన కులాల అభివృద్ధికి తోడ్పాటు

### షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

**షాద్‌నగర్, ప్రభాతవార్త, (జనవరి 12) :** వెనకబడ్డ కులాల అభివృద్ధికి తోడ్పాటును అందిస్తానని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. ఆదివారం షాద్‌నగర్ కుమ్మరి సంఘం క్యాలెండర్‌ను ఎమ్మెల్యే, ప్రభుత్వరంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. నియోజకవర్గ కుమ్మరి సంఘం అధ్యక్షుడు నడికుడ శ్రీశైలం ఆధ్వర్యంలో ఎమ్మెల్యే శంకర్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా రోజురోజుకు సమాజంలో ఎంబీసీ కులాల ఆదరణ తగ్గుతున్న తరుణంలో వెనకబడిన కులాల అభివృద్ధి కోసం తోడ్పాటునందించాలని ఎమ్మెల్యేను కోరారు. కుమ్మరుల అభివృద్ధి కోసం మట్టి పాత్రలు తయారు చేసుకోవడానికి స్థలాన్ని కేటాయించాలని, గత ఎన్నికల్లో ఎమ్మెల్యే శంకర్ గెలుపుకోసం అండగా ఉండి ఆయన గెలుపులో పాలు పంచుకున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాబోయే రోజుల్లో కుమ్మరుల అభివృద్ధి కోసం ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దయానంద్ వీరన్న, తాలుకా ప్రధాన కార్యదర్శి రాయికల్ శ్రీనివాస్, శ్రీశైలం, వెంకటయ్య, కృష్ణ, రాపోలు వెంకటేష్, పెంజర్ల రమేష్, దూసకల్ రమేష్, కృష్ణయ్య, సాయిబాబు, వెంకటయ్య, ఆంజనేయులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు విశ్వం, అప్పి, చెంది తిరుపతిరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ కృష్ణారెడ్డి, ముబారక్, పురుషోత్తం, జితేందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి: సీఐ

సమాజంలో పెరుగుతున్న సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సీఐ రఘు రాములు అన్నారు. నాగసమందర్ గ్రామంలో ప్రజలకు సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. అపరిచితుల నుంచి ఎస్ఎంఎస్, ఈ మెయిల్, వాట్సప్‌ల ద్వారా వచ్చే బ్లూ కలర్ లింక్స్ ౦ క్లిక్ చేస్తే, మీ మొబైల్‌లోని డేటా మొత్తం సైబర్ నేరగాళ్ల చేతుల్లోకి పోతుందని హెచ్చరించారు. ఎవరైనా సైబర్ నేరాలకు గురైతే వెంటనే 1930కు కాల్ చేయాలన్నారు. గత ఏడాదిలో 2024 రాష్ట్రంలో సైబర్ నేరగాళ్లు 2000 కోట్లు రూపాయలు దొంగలించారన్నారు. తప్పనిసరిగా ద్విచక్ర వాహనంపై ప్రయాణించేటప్పుడు హెల్మెట్ వాడాలని సూచించారు.

## మండలంలో వివేకానంద జయంతి వేడుకలు

**వికారాబాద్ రూరల్, జనవరి 12, ప్రభాతవార్త :** స్వామి వివేకానంద జయంతి కార్యక్రమాలు మండలంలోని పలు గ్రామాల్లో యువకులు, రాజకీయ నాయకులు నిర్వహించారు. వివేకానందుని విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్ళు అర్పించారు. వికారాబాద్ సిఐ భీమ్‌కుమార్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రాజశేఖర్ రెడ్డి, నాయకులు పులుసుమామిడి మాజీ ఎంపీటీసీ మల్లేశం గౌడ్, శ్రీనివాస్ గౌడ్, ప్రభాకర్, పంచాయతీ కార్యదర్శి ప్రసన్న కుమార్, లింగారెడ్డి మల్లేశం పాల్గొన్నారు.

# యువత వివేకానందుని బోధనలు ఆదర్శంగా తీసుకోవాలి

### ఎమ్మెల్సీ నాగర్‌కుంట నవీన్‌కుమార్ రెడ్డి



వివేనానందుని విగ్రహానికి నివాళులర్పిస్తున్న దృశ్యం

**షాద్‌నగర్, ప్రభాతవార్త, జనవరి 12 :** స్వామి వివేకానంద 162వ జయంతి సందర్భంగా షాద్‌నగర్ పట్టణంలోని రైతు కాలనీలో స్వామి వివేకానంద సేవా సమితి ఆధ్వర్యంలో స్వామి వివేకానంద విగ్రహం వద్ద నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్సీ నాగర్‌కుంట నవీన్‌కుమార్ రెడ్డి, బండారి రమేష్, షాద్‌నగర్ మున్సిపాలిటీ చైర్మన్ నరేందర్, నాగిళ్ల ప్రభాకర్, బీజేపీ నాయకుడు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి, జర్నలిస్టు కేపీ, మాజీ ఎంపీటీసీ రవి, కౌన్సిలర్ ప్రతాప్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ మురళీమోహన్ (అప్పి), లోక్‌సత్తా నాయకుడు లక్ష్మణ్, చెట్ల వెంకటేష్, సందీప్, ప్యాట అశోక్, కాలనీ వాసులు శుక్రవర్ధన్ రెడ్డి, గణేష్, మల్లేష్, ప్రదీప్, కార్తీక్, రాకేష్, శివ తదితరులు పాల్గొని నివాళులర్పించారు. ఈ సందర్భంగా వివేనానంద సేవాసమితి అధ్యక్షుడు పట్లోళ్ల సాయి ప్రకాష్‌రెడ్డి మాట్లాడుతూ జాతీయ యువజన దినోత్సవం, వివేనానంద 162వ జయంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వివేకానంద సేవా సమితి సభ్యులు పొగాకు వినయ్, రోషన, సాయి వంశీ, అజయ్‌గౌడ్, సునీల్, వంశీ యాదవ్, ఒం ప్రకాష్, శరత్, నవీన్, రాఘవేందర్, రాజు, శ్రీధర్, రంజిత్, శివ, విజయ్, పాల్గొన్నారు.

**చేవెళ్లలో ..**

**చేవెళ్ళ, జనవరి 12, ప్రభాతవార్త** యువతకు స్ఫూర్తి ప్రధాత స్వామి వివేకానందని, స్వామి వివేకానందను యువత అదర్శంగా తీసుకోవాలని చేవెళ్ల వివేకానంద కళాశాల ప్రిన్సిపాల్ జైపాల్‌రెడ్డి అన్నారు. స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకుని ఆదివారం చేవెళ్ల మండల కేంద్రంలోని కెజిఆర్ గార్డెన్ ఘనంగా స్వామి వివేకానంద 163వ జయంతిని చేవెళ్ళ వివేకానంద జూనియర్,డీగ్రీ కళాశాల డైరెక్టర్ ఇంద్రాసేనారెడ్డిల అద్వర్యంలో జయంతి ఉత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో చేవెళ్ల వివేకానంద కళాశాల ప్రిన్సిపాల్ జైపాల్‌రెడ్డి మాట్లాడుతూ ప్రపంచ యువతపై అత్యంత ప్రభావాన్ని చూపిన చైతన్య మూర్తి స్వామి వివేకానంద అన్నారు. అ మహనుబావుడు పుట్టిన రోజును జాతీయ యువజన దినోత్స వంగా నిర్వహించుకుంటామన్నారు. అయన అశయ సాదనకు పాటుపడాలన్నారు.వివేకానందుని స్ఫూర్తితో మెలగాలన్నారు. మన దేశ ఖ్యాతిని ప్రపంచ దేశాలకు చాటి చెప్పిన మహనీయుడని, నేటి తరం యువతకు స్ఫూర్తి ప్రదాత అదర్శ ప్రాయుడు స్వామి వివేకానందుడన్నారు. ఈ కార్యక్రమంలో అయ్యగారి గోపాల్ అచార్య, అర్కిటెక్ట్ మహేష్ గౌడ్, ఎన్ఆర్ఐ వెంకటరమణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**ధారూరులో..**

**ధారూరు, జనవరి 12, ప్రభాతవార్త:** యువత స్వామి వివేకానంద ౦ స్ఫూరిగా తీసుకుని ముందుకు సాగాలని ధారూర్ సీఐ రఘు రాములు పేర్కొన్నారు. ఆదివారం మండల పరిధిలోని నాగారం, నాగసమందర్ గ్రామలలో ఏర్పాటుచేసిన వివేకానంద జయంతి కార్యక్రమంలో ఆయన స్థానిక నాయకులు మాజీ పిఎసిఎస్ చైర్మన్ హ ౦మంత్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ మండల సీనియర్ నాయకులు వేణుగోపాల్ రెడ్డితో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వివేకానందుని విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. వివేకానంద స్వామి జయంతి పురస్కరించుకొని నాగసముందర్ గ్రామంలో రక్త శిబిరం, కబడ్డీ, ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, యువత చేతుల్లోనే దేశభవిష్యత ఆధారపడి ఉంటుందన్నారు. యువతీ, యువకులు అన్ని రంగాల్లో రాణిస్తూ ఆదర్శవంతంగా నిలుస్తున్నారన్నారు. భారతీయ సంస్కృతి సాంప్రదాయాలు దేశ విదేశాల్లో చాటి చెప్పిన మహ ౦భావుడని, నేటి యువత అతని సూక్తులను ఆదర్శంగా తీసుకొని ప్రపంచ గుర్తించేలా ఎదగాలని చెప్పారు. అనంతరం పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సై వేణుగోపాల్ గౌడ్, రిటైర్డ్ ఎంఈఓ గోవర్ధన్ రెడ్డి, హెడ్ కానిస్టేబుల్ ఆనంద్ గౌడ్, వివేకానంద రెడ్డి, వీరేందర్ రెడ్డి,శ్రీశైలం, మణికంఠ రెడ్డి, శ్రీనివాస్, నరేష్, లాల్ మొహమ్మద్ పాల్గొన్నారు.

**దుద్యాల్‌లో..**

**దుద్యాల్, జనవరి 12, ప్రభాతవార్త:** మండలంలోని హకీంపేట్, అల్లిఖాన్ పల్లి గ్రామాలతో పాటు దుద్యాల మండల కేంద్రంలో స్వామి వివేకానంద 162 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. వివిధ గ్రామాలకు చెందిన పలువురు స్వామి వివేకానంద యువజన సంఘాల నాయకులు మాట్లాడుతూ, ఆయన చేసిన సేవలు నేడు యువతకు ఆదర్శంగా నిలుస్తున్నాయని, సన్మార్గం చూపిన వ్యక్తిగా పేరు ప్రతిష్టలు సంపాదించుకున్నాడని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాలకు చెందిన వివేకానంద యువజన సంఘాల సభ్యులు కృష్ణ స్వామి, శ్రీనివాస్ రెడ్డి, వీరభద్రయ్య, వేణుగోపాల్, అంజిలయ్య, శ్రీశైలం, నరసింహులు, గోవిందరెడ్డి, తిరుపతి, యువకులు సామాజికవేత్తలు పాల్గొన్నారు.

**స్వామి వివేకానందుడు ఆదర్శప్రాయుడు**

**పెద్దేముల్, జనవరి 12, ప్రభాతవార్త:** స్వామి వివేకనంద అందరికి ఆదర్శప్రాయుడని స్వామి వివేకనంద యువజన సంఘం అధ్యక్షులు కోహీర్ గోపాలక్రిష్ణ అన్నారు. ఆదివారం పెద్దేముల్ మండల కేంద్రంలో స్వామి వివేకనంద జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గోపాలక్రిష్ణ మాట్లాడుతూ స్వామి వివేకనందను యువత ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని అన్నారు. స్వామి వివేకనంద స్ఫూర్తి ప్రధాత అని, ఆయన అడుగు జాడలలో ప్రతిఒక్కరు నడవవలసిన అవసరం ఎంతైన ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ జిల్లా ఉపాధ్యాక్షులు ఎన్.ఎల్లారెడ్డి, నాయకులు యండి రియాజ్, డివై నర్సిములు, నరేష్‌రెడ్డి, రాము నాయక్, డివై ప్రసాద్, మౌనేశ్వర్‌చారీ, బంగ్ల రఘు, మాధవరెడ్డి, అశోక్,శివారెడ్డి, గేల్, నాగరాజుగౌడ్, కిరన్, డివై అరవింద్, నరేష్, ఫయాజ్, పాండు తదితరులు పాల్గొన్నారు. జనగాంలో స్వామి వేవేకనంద జయంతిని నిర్వహించారు. రాజు పటేల్, బుల్ల రమేష్, రఘు, బోయిని సత్యనారాయణ,పోల చందు, మల్లేశం,చెక్కల అనంతయ్య, శంకర్ తదితరులు పాల్గొన్నారు.



కొత్తూర్ మండలం జహంగీర్ పీర్ దర్గాను ఆదివారం దర్శించుకుని ప్రత్యేక పూజలు ప్రార్దనలు చేసి దట్టీలను సమర్పించిన చేవేళ్ళ ఎమ్మెల్యే కాలే యాదయ్య, సీనియర్ నాయకుడు మర్పల్లి క్రిష్టారెడ్డి, ముడిమ్యాల సహకార సంఘం చైర్మన్ ప్రతాప్‌రెడ్డి తదితరులు

(చేవెళ్ళ - ప్రభాతవార్త)

## ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**దుద్యాల్, జనవరి 12, ప్రభాతవార్త:** మండల పరిధిలోని హకీంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2004 - 2005 బ్యాచ్ 20 సంవత్సరాల తర్వాత ఆదివారం ఆత్మీయ పూర్వ విద్యార్థుల సమ్మేళన కార్యక్రమం ఏర్పాటు చేసుకొని అందరూ మళ్లీ పలకరించుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేసుకున్నా కార్యక్రమంలో పలువురు పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ, మనమందరం పాఠశాలను వీడి దాదాపుగా రెండు దశాబ్దాలు గడుస్తున్నాయి. అక్కడక్కడ ఎప్పుడో ఒకసారి తారసపడి కలుసుకున్నా...అందరం ఒకే చోట మళ్లీ కలవాలని, కలపాలని కోరిన వేదిక ఆత్మీయ సమ్మేళన వేదిక. 20 సంవత్సరాల క్రితం పదవ తరగతి పరీక్షలు రాసి కొందరు పై చదువుల కోసం వేరువేరు పట్టణాలకు, మరికొందరు జీవనాధారం కోసం ఏదో పని వృత్తి చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. . శ్రీనివాస్, రమేష్, మల్లేష్, రత్నాకర్, సురేష్, రవి. శ్వేత, శ్రీలత, కరీమున్నీసా బేగం, విజయకుమారి తదితర పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

